# చనువిస్తే...

## — గరికపాటి వెంకట్

సంధ్యా సమయం...

మహా శివరాత్రి పర్వదినాన వారణాసిలో విశ్వనాథుడి దర్శనం చేసుకోవటం భానుమూర్తికి ఎంతో ఆనందంగా ఉంది.

పైగా సోమవారం కూడా కలిసొచ్చింది. పవిత్ర గంగాజలంతో ఆ స్వామిని అభిషేకించడం నిజంగా దివ్యమైన అనుభూతి.

సారనాథ్, వ్యాసకాశి లాంటి దగ్గరలో ఉన్న యాత్రాస్థలాలు కూడా చూసి వచ్చేసరికి ఈ సమయమయింది.

భానుమూర్తి చాలా హడావుడిగా ఉన్నాడు. రాత్రి తొమ్మిదింటికయినా అలహాబాద్ చేరితే ఎక్కడన్నా భోజనం చేసి విశ్రమించి, చీకటితో నాగపూర్‌కి ట్రెయిన్ క్యాచ్ చెయ్యాలి.

బస్‌స్టాండ్ దగ్గరకు వచ్చేసరికి భగవంతుడు పంపినట్లు డీలక్స్‌బస్ బయలుదేరుతోంది. 'బ్రతుకు జీవుడా' అనుకుంటూ ఎక్కి చుట్టూ చూశాడు. సామానంతా సర్దుకున్నాక కలయ జూస్తే ఎక్కడా సీటు కనిపించలేదు.

పగలంతా తిరగటం మూలాన చాలా నిస్త్రాణగా ఉంది అతనికి! మూడో సీట్లో ఒక యువతి కూర్చుని ఉంది. ఆవిడ ప్రక్కనే రెండేళ్ళ బాబు నిద్దరోతున్నాడు. చూడటానికి చదువుకున్నదానిలా ఉంది. ఆవిడను సీటు అడిగేందుకు మొహమాటం అనిపించినా, ప్రస్తుతం తన శరీరం ఉన్న స్థితిలో అడిగేందుకే నిశ్చయించుకున్నాడు.

"ఎక్స్‌క్యూజ్ మీ మేడమ్! కెన్ యూ ప్లీజ్ గివ్ మీ సీట్..." సాధ్యమైనంత సరళంగానే అడిగాడు.

ఏమనుకుందో ఏమో, బాబును తీసి, తన ఒళ్ళో వేసుకుని, 'గెట్ సీటెడ్...' అంది ఆమె.

"థాంక్యూ!..." అంటూ కూర్చున్నాడు.

బస్సు నెమ్మదిగా పోతోంది.

అప్పుడప్పుడు బస్సు కుదుపులకి ఆమె మెత్తటి శరీరం భానుమూర్తిని తాకుతోంది.

"మేడమ్! యు ఆర్ ఫ్రమ్ అలహాబాద్!" అడిగాడు కొంచెం సేపాగి.

ఏదో ఆలోచిస్తున్నట్లున్న ఆమె, "యస్!" అనడంతోనే ప్రశ్నించడం ఆపేశాడు. ఆమె చూపు అప్పుడే అతని సూట్‌కేస్ మీద పడింది. మరుక్షణం ఆమె మొహంలో ఒక చిరుదరహాసం వెల్లివిరిసింది.

"భానుమూర్తి... అంటే మీరు తెలుగు వారా!" అంది.

ఆమె అలా తెలుగులో మాట్లాడగానే భానుమూర్తికి ఎక్కడలేని ఆనందం పొంగిపొర్లింది. వెంటనే ఎగిరి గంతేద్దామని కూడా అనిపించింది. కాని కొద్దిగా తమాయించుకుని, "అవునండీ! మరి మీరు కూడా..." అంటూ మాటను సగంలోనే ఆపేశాడు.

భానుమూర్తి మాట్లాడిన ధోరణికి ఆమె సన్నగా నవ్వేస్తూ—

"అవునండీ! మాది హైదరాబాద్. అయితే మా వారి ఉద్యోగరీత్యా ఏడేళ్లుగా అలహాబాద్ లోనే ఉంటున్నాం. ఆయన విజిలెన్స్ డిపార్ట్ మెంట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తారు" అని "మీరు ఎక్కడుంటారు?" అంది.

"నాదీ హైదరాబాదేనండీ! నేను కర్మాన్ ఘాట్‌లో ఉంటాను. సెక్రెటేరియట్‌లో ఉద్యోగం. తీర్థయాత్ర చేద్దామని ఇలా వచ్చాను. రేపు ఉదయం బయలుదేరి నాగపూర్ వెళ్లాలి మా మిత్రుడితో కలసి. ఈ రోజు రాత్రికి అలహాబాద్‌లోనే ఉండాలి. ఎక్కడ ఉంటే బాగుంటుందో చెపుతారా?" అడిగాడు.

ముందుకు పడుతున్న జుట్టుని వెనక్కి తోసుకుంటూ, నవ్వుతున్న ముఖంతో, "భలే వారే! వేరే ఎక్కడో ఎందుకు! మా ఇంట్లోనే ఉందురుగానీ! మా ఇల్లు రైల్వేస్టేషన్‌కి కూడా చాలా దగ్గరలోనే ఉంది" అంది.

భానుమూర్తికి ఎంతో బరువు తీరిపోయినట్లుగానే కాకుండా మనసంతా దూదిపింజలా అయిపోతున్నట్లుగా కూడా అనిపించింది.

అలహాబాద్‌లో దిగగానే రిక్షా మాట్లాడింది.

ఆ రిక్షా చాలా ఇరుగ్గా ఉంది. ఒకరినొకరు రాసుకుంటూ కూర్చున్నారు. భానుమూర్తికి ఒళ్ళంతా థ్రిల్లుతో తిమ్మిరెక్కుతోంది.

"అన్నట్లు మీరు మీ పేరు చెప్పనే లేదు..." అడిగాడు.

"నా పేరు పద్మజ..." ఆమె చెప్తూండగానే రిక్షా చిన్న గోతిలోనికి దిగింది కాబోలు కుదుపు.

ఆమె సున్నితమైన శరీర భాగాలు అతనికి బలంగా తగలడంతో ఒళ్ళంతా ఝల్లుమంది భానుమూర్తికి.

అయితే ఆమె మాత్రం ఏదో చెబుతూనే ఉంది క్యాజువల్‌గా. ఇద్దరూ ఆమె ఇంటికి చేరుకున్నారు. ఇల్లు చిన్నదే అయినా చాలా పొందికగా ఉంది. ఒక డ్రాయింగ్ రూమ్, డైనింగ్‌హాల్, బెడ్‌రూమ్, కిచెన్...

అరగంటలో భోజనం సిద్ధంచేసింది పద్మజ. దోసకాయ పప్పు, వేడివేడిగా బంగాళాదుంపల వేపుడు వడ్డించింది. చాలా రోజులుగా సరియైన భోజనం లేదేమో ఆవురావురుమంటూ భోంచేశాడు.

పద్మజ కూడా భోజనం చేసి, నైట్ డ్రస్‌లోకి మారింది. తెల్లటి మ్యాక్సీ వేసుకుంది. ఆమె అందమైన శరీరభాగాలు అక్కడక్కడా బహిర్గతమవుతున్నాయి. ఆమె మీద నుంచి చూపు మరల్చుకోలేకపోతున్నాడు భానుమూర్తి. భోజనం చేసాక కబుర్లలోకి దిగారు.

"మీకు ఇష్టమైన హాబీలేమిటి" భానుమూర్తి ప్రశ్న.

"నాకు గులాబీల పెంపకం అంటే చాలా ఇష్టం. చూశారుగా మా ఇంట్లో ఉన్న రకరకాల గులాబీ మొక్కలు, ఇక రెండోది డాన్స్. కూచిపూడి నేర్చుకున్నాను. అయితే ఆంధ్రనాట్యం

నేర్చుకోవాలన్న కుతూహలం ఉన్నా కుదర లేదు. మరి మీ హాబీలేమిటి...''

భానుమూర్తి సన్నగా నవ్వి, ''నాకు పుస్తకాలు అతిగా కొనటం, మితి లేకుండా చదవటం అలవాటు'' అన్నాడు.

ఆ తరువాత ఆమె ఫోటో ఆల్బమ్‌లు చూపించింది.

తరువాత స్వగతంలో, ''ఈయనగారు గురువారం దిగుతారు కాబోలు క్యాంప్ నించి నగరంలోకి'' అనుకుంటూ చిన్నగా నిట్టూర్చింది. ఆమె మాట్లాడుతున్నది వాళ్లాయన గురించి అని గ్రహించాడు భానుమూర్తి.

కాసేపయాక భానుమూర్తికి నిద్ర రావటం మొదలెట్టింది. అదే పనిగా ఆవులించటం మొదలెట్టాడు. అతని అవస్థ గ్రహించినట్లుంది కాబోలు పద్మజ, ''ఇక పడుకోండి ఈ పక్కమీద అంటూ డబుల్‌కాట్ చూపించింది.

రెండు డబుల్ కాట్‌లు కలిసి ఉన్నాయి.

ఈ డబుల్‌కాట్ మీద నేను, బాబు పడుకుంటాం'' అంది.

ఆమె మాటలు విని ఆశ్చర్యపోయాడు. ప్రాయంలో ఉన్న యువతి పరాయి మగాడితో ప్రక్కనే, అదీ కొత్తగా అపరిచితుడితో పడుకుంటుందా! అంటే ఏమిటి ఈవిడ ఉద్దేశ్యం... ఇలా సాగుతున్నాయి భానుమూర్తి ఆలోచనలు.

''మా ఇంట్లో రెండు మంచాలు ప్రక్కింట్లో వాళ్ల బంధువు లొచ్చారని తీసుకెళ్లారు. అందుచేత ఈ సెటప్ తప్పలేదు'' అంటూ నవ్వింది పద్మజ.

''పోనీ! నేను ప్రక్క గదిలో క్రింద కేసుకుంటాను లెండి...'' మొహమాటాన్ని ప్రదర్శించాడు భానుమూర్తి.

దానికి పద్మజ గట్టిగా నవ్వేస్తూ, ''భలేవారే! మీరు మా అతిథి. మీరు కింద పడుకుంటే ఎలా! అయినా మనిషి మీద మనిషికి ఆ మాత్రం నమ్మకం లేకపోతే ఈ రోజులలో బతకలేం!' అనడంతో భానుమూర్తి డబుల్‌కాట్ ఎక్కాడు. లైట్ స్విచాఫ్ చేయడంతో నీలిరంగు బెడ్‌లైట్ కాంతి పరుచుకుంది గదిలో. కాసేపట్లోనే నిద్రలోకి జారింది పద్మజ.

అయితే భానుమూర్తికి నిద్ర పట్టటంలేదు. పరుపుకి మరో ప్రక్కకి తిరిగి పడుకున్నా ఎడతెగని ఆలోచనలు ముసురుకుంటున్నాయి.

ఇలా ఆలోచిస్తూండగానే సమయం పన్నెండు గంటలయింది. ఒక్కసారి ప్రక్కకు తిరిగి పద్మజకేసి చూశాడు భానుమూర్తి.

ఒక్క క్షణం కరెంట్‌షాక్ కొట్టినట్లు ఫీలయ్యాడు.

పద్మజ వేసుకున్న మ్యాక్సీ పైకంటా లేచిపోయి తెల్లటి ఆమె శరీరం కంటపడింది.

కోడెదూడల ఒంటి నిగారింపు ఆమె శరీరానికుంది. ఒకసారి ఆప్యాయంగా నిమరాలనిపించినా, తమాయించుకున్నాడు. అప్పటికి మాత్రం గుటకలు మింగి ఊరుకున్నాడు.

అతని చూపు అక్కడి నుంచి పైకి పారించాడు.



మ్యాక్సీ లోంచి ఆమె ఎదపొంగులు సగం పైగా కనబడుతూ 'ఈ బంధనం తప్పితే చాలు స్వేచ్ఛగా ఉంటాం' అన్నట్లుగా చూస్తున్నాయి.

ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు బరువుగా ఎగిసి పడుతున్నాయి. ఇదంతా చూస్తున్న భానుమూర్తి రక్తం సలసలా మరుగుతోంది. అతనికి తెలియకుండానే గుండె వేగం హెచ్చింది.

ఇంతలో.....

నెమ్మదిగా కదిలింది పద్మజ. కాళ్లు ముడుచుకొని ఒక ప్రక్కకు ఒత్తిగిలి పడుకుంది. గబుక్కున కళ్లు మూసుకుని నిద్రపోతున్నట్లు నటించాడు భానుమూర్తి. కళ్లు మూసుకుని నిద్రపోదామని ప్రయత్నం చేశాడు. కానీ నిద్ర రాలేదు. 'మనసు స్థిరంగా ఉంటేగా' నిద్ర రావటానికి. కాసేపు అలా గడిచింది. మెల్లిగా కళ్లు తెరిచి పద్మజ కేసి చూశాడు. నిశ్చలంగా నిద్రపోతోంది ఆమె. సౌందర్యాధిదేవతలా మెరిసిపోతోంది ఆమె.

మాక్సీ బాగా పైకి లేచిపోవడంతో ఆమె తొడలు అర్ధ భాగం వరకు దర్శనమిస్తున్నాయి. ఒక ప్రక్కకు పడుకోవడంతో ఆమె ఎదసంపద అంతా ఒక ప్రక్కకే ఉందా అన్నట్లు అనిపిస్తోంది. ఆ రెండు కొండల మధ్యగా చిక్కుకుపోయింది సన్నటి గోల్డ్ చెయిన్. ఆ గొలుసు అదృష్టానికి అసూయగా అనిపించింది భానుమూర్తికి. ఆమె అంతకు ముందే కదలటంతో అందాలు మరింతగా తేటతెల్లమవుతున్నాయి.

ఈ అందాలు చేస్తున్న సందడిలో... ఆ సన్నిధిలో... హెచ్చిన రక్తసపారంతో భానుమూర్తి.

ఇక నిభాయించుకోలేక ఆమె వైపుగా జరిగాడు. ఇప్పుడు అతనికి అందేంత దూరంలో ఉంది. ఇంకొంచెం కిందుగా, ప్రక్కకు జరిగాడు. ఇప్పుడు వాళ్లిద్దరికీ మధ్య దూరం ఒక్క అడుగు మాత్రమే.

అతని చేతిని ఆమె ఎడంకాలు మీద వేశాడు. పైకి చూశాడు. పద్మజలో లేదు కదలిక. ఆ చేతిని అలాగే మోకాళ్ల పైదాకా జరిపి 'ఆహా!' అనుకున్నాడు. ఇంతలో అతని చేతి మీదుగా పద్మజ చేయి...

మెత్తగా తగిలాయి సున్నితమైన చేతివేళ్లు. ఒకసారి గుండె గుబుక్కు మంది మూర్తికి. పద్మజ ముఖంకేసి చూశాడు. ఆమె ముఖం నిద్రలో కూడా నవ్వుతూనే వుంది నిర్మలంగా. ఇప్పుడు సంకటంలో పడ్డాడు. ఎటూ కదలటానికి లేని స్థితి. గబుక్కున చేతిని తీసివేద్దామంటే పద్మజకు మెలకువ వచ్చేస్తుందేమో!...

ఇలా ఇరవై నిమిషాలు డోలాయమాన స్థితిలో ఉన్నాక పద్మజ చేతిని అలవోకగా తీసివేసింది.

మూర్తి చేయి మళ్లీ ప్రయాణించడం మొదలు పెట్టింది. ఆమె పిరుదుల మీద నుంచి, సన్నటి నడుము మీదకి, అక్కడి నుంచి చేతుల మీదుగా నున్నటి ఆమె భుజాల మీదకు... అక్కడ నుంచి... అక్కడ నుంచి...

ఒక్కసారి మూర్తి ఆమె నిమ్నోన్నతాల మీదకు దృష్టి సారించాడు. 'ఓహ్! మైగాడ్! పాలకొండల సౌందర్యం వాటికుంది. 'మా మీద దాడిచేయని మగసిరి వ్యర్థం' అన్నట్లుగా చూస్తున్నాయి. అప్రయత్నంగానే గుటకలు మింగాడు భానుమూర్తి. అతని చేతిని వాటి మీదకు... మీదకు కదిలించాడు. అక్కడ భానుమూర్తి ఆవేశం చూపించాడు. ఆమె బ్రెస్ట్‌ని గట్టిగా ప్రెస్ వేశాడు. ఇంతలో... గభాలున మెలకువ వచ్చింది పద్మజకు...

# పాఠకుల సేవలో

మయూరిలో ప్రచురిస్తున్న వివిధ అంశాలను గురించి పాఠకులు తమ సందేహాలను స్వంత చిరునామాగల స్టాంప్డ్ కవర్లు పంపుతూ అడుగుతున్నారు.

అందరికీ పేరు పేరునా సమాధానాలివ్వడం సాధ్యం కాదు. కాబట్టి మీ సందేహాలకు ఈ శీర్షికలో సమాధానాలు లభిస్తాయి. మీ ప్రశ్నలు క్లుప్తంగాను, పదిమంది పాఠకులకూ పనికొచ్చేవిగాను వుంటే మంచిది.

మీ ప్రశ్నలను కార్డుపై రాసి—

పాఠకుల సేవలో, కేరాఫ్ మయూరి, 5—8—55/ఏ, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్—500 001 కి పంపండి.



ప్రేమ

కృష్ణ: రాధా నీ మీద ప్రేమ ఎలా నిరూపించుకోమంటావు ఆ వీధుల్లో దూకనా?
రాధా: వద్దు
కృష్ణ: కొండ మీదినుంచి?
రాధ: వద్దు
కృష్ణ: నా మీద నీ కెంత ప్రేమ
రాధ: అదేం కాదు ఎక్కడ పోలీస్ కేస్ అవుతోందనని.

—కాశీభట్ల ఉషారాణి

"వాట్! నాన్సెన్స్ యూ ఆర్ డూయింగ్! ..." అంటూ లేచి నిలుచుంది.

అయితే భానుమూర్తి అప్పటికే 'ట్రాన్స్' లోకి వెళ్లిపోయాడు.

"ప్లీజ్... ప్లీజ్...ఒక్కసారి" అంటూ చేయి పట్టుకున్నాడు ఆమెది. అంతే... చెంప ఛెళ్లుమంది భానుమూర్తికి. వెంటనే చుక్కలు కళ్ల ముందు తిరిగాయి.

"రాస్కెల్! మంచివాడేమో అనుకుంటే ఇలా బిహేవ్ చేస్తావా! ఊరుకొని ఊరుకదా అని నమ్మిస్తే అఘాయిత్యానికి తలపడతావా! మనిషి మీద మనిషికి నమ్మకం లేకపోవటం అనేది నీలాంటి నీచుల మూలంగానే జరుగుతోంది. నేను తలుచుకుంటే ఈ నిమిషంలో నిన్ను బయటకు గెంటించగలను అయితే నేను నీలాగ మానవత్వంలేని మృగాన్నికాను.మనిషిని. మనిషిలాగ ప్రవర్తించటం నేర్చుకో" అంటూ విసురుగా ప్రక్క గదిలోకి వెళ్లి తలుపేసుకుంది.

నిర్విణ్ణుడయ్యాడు భానుమూర్తి. ఛ! ఛ! తనెలా అంత అసహ్యకరంగా ప్రవర్తించాడు? ఉండేందుకు ఆశ్రయమిచ్చిన స్త్రీ మీదనా అఘాయిత్యం చెయ్యబోయాడు? తన చదువు, సంస్కారం మరచిపోయి నీతి బాహ్యంగా ఎలా ప్రవర్తించగల్గాడు? తలుచుకుంటేనే సిగ్గుగా ఉంది. ఇలా ఆలోచిస్తుండగానే నాలుగు గంటలయింది. కాలకృత్యాలు తీర్చుకున్నాడు. పద్మజ అతనితో మాట్లాడలేదు. మౌనంగా కాఫీ కప్పు టేబుల్ మీద పెట్టి వెళ్లిపోతుండగా, "పద్మజా! ఒక్క నిముషం" అనగానే ఏమిటన్నట్లుగా చూసింది. ఆమె చేతికి అందించాడు పుస్తకం.

అది నటరాజ రామకృష్ణ 'ఆంధ్రనాట్యం' మీద రాసిన పుస్తకం.

క్రింద 'సోదరికి ప్రేమతో భానుమూర్తి' అని రాసి ఉంది.

పద్మజ బావుందన్నట్లుగా చిరునవ్వు నవ్వింది.

'ఈ సోదరుణ్ణి గుర్తుంచుకుంటావుగా!' అంటూ బయలుదేరాడు భానుమూర్తి. ఇప్పుడు అతని హృదయం చాలా తేలికగా ఉంది.